Featured on September 13, 2011 in 'EENADU'

# ప్రపంచబ్యాంకు ప్రమేయం ఉండదు: సీజీజీ

సుపరిపాలనా కేంద్రం (సీజీజీ) ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే వ్యవసాయ ఫిర్యాదుల కేంద్రంలో (అగ్రికల్చరల్ గ్రీవెన్స్ సెల్) ప్రపంచబ్యాంకు ప్రమేయం ఉండదని కేంద్రం డైరెక్టర్ జనరల్ ఫణికుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంపొందించడానికి ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టు చేపట్టామని చెప్పారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రాష్ట్రీయ కృషి వికాస యోజన నుంచి రూ. 3కోట్లు కేటాయించాలని దరఖాస్తు చేశామన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించబోమని ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు.